క్లుప్తంగా

వంద పడకల ఏరియా వైద్యశాల పరిశీలన

బనగానపల్లె రూరల్ : బనగానపల్లె పట్టణంలో రూ.22 కోట్లతో నిర్మిస్తున్న వంద పడకల ఏరియా ప్రభుత్వ వైద్యశాలను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు, వైఎస్సార్‌సీపీ నేత కాటసాని ఓబులరెడ్డి గురువారం పరిశీలించారు. ఆసుపత్రిలో సమకూర్చిన వసతులపై ఓబులరెడ్డి ఆరా తీశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు దుర్గ, సుదర్శన్‌రెడ్డి, సురేష్ కంబగిరి పాల్గొన్నారు.

శాస్త్రీయ విజ్ఞానంతో దేశాభివృద్ధి

డోన్ టౌన్ : శాస్త్రీయ విజ్ఞానంతోనే దేశాభివృద్ధి జరుగుతోందని, పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, మూఢ నమ్మకాలు విడనాడాలని డీఎస్పీ శ్రీనివాస రెడ్డి, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యంశెట్టి సూచించారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ఒక ప్రైవేట్ స్కూల్లో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ పరీక్షలను వారు ప్రారంభించారు. ఎంఈఓ ప్రభాకర్, యూటీఎఫ్ రాష్ట్రఆడి ట్ కమిటీ సభ్యులు వెంకటసుబ్బారెడిపాల్గొన్నారు.

పరామర్శ

బనగానపల్లె: పట్టణంలోని కొండపేటలో నివాసం ఉంటున్న ఎక్బాల్ రెండు రోజుల క్రితం నంద్యాల జరిగిన ఆటో ప్రమాదంలో మృతి చెందారు. గురువారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఎక్బాల్ ఇంటికి వెళ్లి మృతుడి తండ్రి నబీసాహెబ్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్యపడొద్దని, అండగా ఉంటామని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్‌ఖైర్, భానుముక్కల సహకారం సంఘం చైర్మన్ నీలిశ్రీనివాసులు, ఎంపీటీసీలు అబ్దుల్‌తహీర్, కృష్ణ, సాధక్ తదితరులు పాల్గొన్నారు.

ఇరువర్గాలపై కేసు నమోదు

బనగానపల్లె రూరల్: మండలంలోని నందివర్గం పోలీసు స్టేషన్ పరిధిలోని అప్పలాపురం గ్రామంలో మహిళపై అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటనలో ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రామాంజనేయరెడ్డి గురువారం తెలిపారు. ఓ వర్గం గుండినాగ చెన్నయ్య, గుండి నాగరాజు మరోవర్గానికి చెందిన కేడం చిన్న తిరుపం, కేడం సుధాకర్, కేడంప్రతాప్ నిర్మాలమ్మ గొడవపడ్డారన్నారు. ఇరువర్గాలకు చెందిన వారికి గాయాలయ్యాయన్నారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

బాధిత గొర్రెల కాపరికి రూ.50 వేలు సాయం



నగదు అందజేస్తున్న గుండం సూర్య ప్రకాష్

సంజామల: మండల కేంద్రం సంజామలకు చెందిన మూరబోయిన వెంకట శివుడుకి చెందిన దాదా పు 87 గొర్రె పిల్లలు ఈ నెల 19వ తేదీన కుక్కలు దాడిలో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు గురువారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి, కేడీసీసీ డైరెక్టర్ గుండం సూర్య ప్రకాష్ తనవంతుగా బాధిత మూరబోయిన వెంకట శివుడుకి రూ.50 వేలు సాయం అందజేశారు. గుండం మాట్లడుతూ దాదాపు రూ.5 లక్షల వరకు నష్టం ఉంటుందని, బాధితుడికి ప్రభుత్వం తరుపున సాయం అందేలా తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు ప్రసాద్, రవీంద్రుడు, మధుశేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాలకు న్యాయం

బనగానపల్లె రూరల్ : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్నివర్గాలకు న్యాయం జరిగిందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. గురువారం బనగానపల్లె పట్టణంలోని ఐదవ సచివాలయ పరిధిలోని కొలిమిపేట, తెలుగుపేట కాలనీల్లో ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఆయా కాలనీల్లో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివరామయ్య, ఎంఈఓ-2 శ్రీనివాసులు, ఈఓ ఖలీల్, ఎంపీటీసీ సభ్యులు పి వెంకటసుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు తెలుగు మద్దయ్య తెలుగు నాగేంద్ర, ఎల్ నాగేంద్ర, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాతపాడులో వై ఏపీ నీడ్స్ జగన్

బనగానపల్లె : మండలంలోని పాతపాడులో గురువారం మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల ఫ్లెక్సీతో పాటు వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బెడదల రామేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గద్దం వెంకటేశ్వర రెడ్డి, తిరుపాల్, సంగురామసుబ్బారెడ్డి, బెడదల శ్రీనివాసరెడ్డి, వంగల సుబ్బారెడ్డి, శీలాశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్ మృతి

డోన్ టౌన్ : స్థానిక రూరల్ పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మధుసూదన్(53) అనారోగ్యంతో మృతి చెందాడు. తిరుపతిలో ట్రైనింగ్ కోసం వెళ్లిన ఆయన డోన్‌కు వస్తుండగా మార్గ మధ్యం మూర్ఛవాధి రావడంతో చికిత్సల నిమ్మిత్తం తిరుపతి వైద్యశాలకు తరలించారు. కోలుకోలేక గురువారం తెల్లవారు జామున మృతి చెందినట్లు తోటి సిబ్బంది తెలిపారు.

బీమాను సాయం అందజేత

డోన్ రూరల్ : మండల పరిధిలోని కన్నపకుంటకు బాలరంగన్న రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ మేరకు గురువారం వైఎస్సార్ బీమా సాయం రూ. 10 వేలను బాధిత కుటుంబ సభ్యులకు సర్పంచ్ కళ్యాణి అందజేశారు.



ప్యాపిలి: కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బనగానపల్లె : కేక్‌ను కట్ చేస్తున్న గుండం నాగేశ్వరరెడ్డి



నొస్సంలో కేక్ కట్ చేస్తున్న మల్కిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి



పలుకూరు: కేక్‌ను కట్ చేస్తున్న గుండం శేషిరెడ్డి



కోవెలకుంట్ల: కేక్‌కట్ చేస్తున్న కర్రా దంపతులు

ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

కొలిమిగుండ్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో సంక్షేమ విప్లవాన్ని తీసుకొచ్చారని జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తూ వారి ఆర్థికాభివృద్ధికి జగనన్న అండగా నిలిచారన్నారు. సీఎం వైఎస్ జగన్ పుట్టిన రోజు సందర్భంగా గురువారం కొలిమిగుండ్లలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆ పార్టీ నేత కాటసాని ప్రసాదరెడ్డితో కలిసి జెడ్పీ చైర్మన్ భారీ కేక్‌ను కట్ చేశారు. ఈసందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ జగనన్న సారథ్యంలో ఓ వైపు సంక్షేమం, మరో వైపు అభివృద్ధి రాష్ట్రంలో పరుగులు పెడుతుందన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ మొలక రాజారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పేరం సత్యనారాయణరెడ్డి, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు లాయర్ మహేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ క్రిష్ణారెడ్డి, నాయకులు రామసుబ్బ య్య, పేరం ఆదిరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, గుర్విరెడ్డి, బీగాల వెంకటసుబ్బయ్య, తోట మల్లేశ్వరరెడ్డి, కామిని తిమ్మారెడ్డి, రామచంద్రుడు, నాగేశ్వరరెడ్డి, మనోహర్, సుబ్బ య్య, బాబూజీ, గంగిరెడ్డి పాల్గొన్నారు.

బనగానపల్లె : సీఎం వైఎస్ జగన్ జన్మదినం సందర్భంగా మండలంలోని పలుకూరులో జిల్లా వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వర రెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు వై వెంకటేశ్వర్లు, కే వెంకటేశ్వర్లు, జాన్ దస్తగిరి, ధర్మరావు పాల్గొన్నారు.

బనగానపల్లె : మండలంలోని పలుకూరులో సీఎం వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి స్వగృహంలో నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. గుండంభాస్కర్‌రెడ్డి, కాతా వెంకట సుబ్బారెడ్డి, మండ్ల భూపాల్‌రెడ్డి, జగదీశ్వరరెడ్డి, మల్లేష్‌రెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సంజామల: మండలంలో సీఎం వైఎస్ జగనన్న జన్మదిన వేడుకలు పండగలా నిర్వహించారు. నొస్సం గ్రామంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మల్కిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, సంజామలలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి గుండం సూర్య ప్రకాష్ రెడ్డి, పేరుసోములలో మాజీ జెడ్పీటీసీ, ఉపాధ్యక్షుడు చిన్నబాబు, ముక్కమల్లలో ఎంపీపీ పోచా రమాదేవి, మాజీ సర్పంచ్ పోచా వెంకట్రామిరెడ్డి కేక్ కట్ చేశారు.

ప్యాపిలి: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు బొర్రా మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో సీఎం జగనన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి, ఉప సర్పంచ్ గద్దం భువనేశ్వర్‌రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి తదితరులు కేక్ కట్ చేసి సంబరం జరుపుకున్నారు. కలచట్ల గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రామమూర్తి, నాగరాజు కేక్ కట్ చేసి పంచిపెట్టారు.

కోవెలకుంట్ల: కోవెలకుంట్ల పట్టణంలో కర్రా దంపతుల ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి, గ్రామ సచివాలయ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు షాజహాన్, మండల కో ఆప్షన్ మెంబర్ దిల్‌ఖబాషా, వైఎస్సార్‌సీపీ యువనాయకుడు కర్రా తేజవర్ధన్‌రెడ్డి తదితరుల సమక్షంలో ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి కేక్ కట్ చేశారు. నాయకులు గుద్దేటి చంద్రశేఖర్‌రెడ్డి, సహదేవరెడ్డి, డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, నాట్ల వెంకటేశ్వరరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, అమడాల శంకరయ్య, వెంకటేశ్వర రెడ్డి, బాలమద్దిలేటి, చాంద్‌బాషా, అక్బర్‌బాషా, సంఘం సుధాకర్‌రెడ్డి, అబ్దుల్ సత్తార్, చిక్కేప ల్లి ప్రసాద రెడ్డి, శ్రీనివాసరెడ్డి, దశరథరామిరెడ్డి పాల్గొన్నారు.

బేతంచెర్ల: మండల కేంద్రం బేతంచెర్లతోపాటు గ్రామాల్లో సీఎం జగనన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీ కృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, నాగరాజు కేక్ కట్ చేశారు. ఆర్‌ఎస్ రంగాపురంలో వైఎస్సార్‌సీపీ నాయకులు యమాసాని రామ మహేశ్వర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, సర్పంచ్ రాజు ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకులు చంద్ర శేఖరయ్య, వలీబాషా, సలీమ్, కిరణ్, సంధానీ, ఖాజా,సలీమ్,హరి, నూర్ అహ్మద్, సిరిగారి శ్రీనివాసులు, మునిస్వామి, మద్దిలేటి, హెన్రీబాబు, నాగరాజు, ఆనంద్, నగరపంచాయతీ వైస్ చైర్మన్ నాగ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బనగానపల్లె రూరల్ : ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్థానిక స్వగృహంలో సీఎం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఎమ్మెల్యే తనయుడు కాటసాని ఓబులరెడ్డి భారీ కేక్ కట్ చేశారు. అదేవిధంగా ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లను కాట సాని అందజేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు సుబ్బలక్ష్మమ్మ, మార్కెట్‌యార్డు చైర్మన్ దీవెన్న మ్మ, భానుముక్కల సహకరం సంఘం చైర్మన్ నీలిశ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ నాయకులు డాక్టర్ మహమ్మద్‌హుస్సేన్, వెంకటసుబ్బయ్య, సురేష్, ప్రసాద్, సయ్యద్‌అలీ అబ్బాస్, మూర్తుజా, నారాయణ, సుబ్బరాయుడు, విజయ్‌గౌడ్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

అవుకు: మండల కేంద్రం అవుకుతోపాటు గ్రామాల్లో సీఎం జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలో జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్‌చేసి పంచిపెట్టారు.

డోన్ రూరల్ : మండల పరిధిలోని యు.కొత్తపల్లిలో సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు మండల కోఆప్షన్ నెంబర్ హుసేన్, యూత్ లీడర్ బాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి సీఎంకు శుభాకాంక్షలు తెలిపారు.



డోన్ : కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ డోన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోనా మురళీధర్‌రెడ్డి



బనగానపల్లె: కేక్ కట్ చేస్తున్న కాటసాని ఓబులరెడ్డి

గొప్ప దార్శనికుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

– వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోనా మురళీధర్‌రెడ్డి

డోన్: ధనికులు, పేదల మధ్య నెలకొన్న ఆర్థిక అసమానతలు తొలగిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గొప్ప దార్శనికుడని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోనా మురళీధర్‌రెడ్డి, రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు అన్నారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్థానిక స్వగృహంలో సీఎం వైఎస్ జగన్ జన్మదినం సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో వారు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. సమావేశంలో ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు, వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు పోస్టుప సాద్, పట్టణ అధ్యక్షులు కురుకుంద హరి తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

పట్టణంలోని అమ్మ హోటల్, పాతబస్టాండ్, పొట్టి శ్రీరాములు సర్కిల్‌లో కోఆప్షన్ సభ్యులు పాతపేట రఫీ ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమాలను వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు పోస్టుపసాద్ ప్రారంభించారు. కౌన్సిలర్లు ధారా హరినాథ్‌రెడ్డి, ఆర్ట్ రమణ, శరత్, నాయకులు లక్ష్మిరెడ్డి, నాగిరెడ్డి, దుబాయ్ శ్రీనులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

బధిరులకు వినికిడి యంత్రాల పంపిణీ



వినికిడి యంత్రాలు అందజేసిన దృశ్యం

కోవెలకుంట్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురష్కరించుకుని మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బధిరులకు కర్రా పౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం వినికిడి యంత్రాలు అందజేశారు. పౌండేషన్ అధ్యక్షుడు కర్రా తేజవర్ధన్‌రెడ్డి వినికిడి యాంత్రాలు అందజేశారు. అలాగే నంద్యాలలోని వృద్ధుల ఆశ్రమంలో 50 మంది వృద్ధులకు దోమతెరలు అందజేశారు. కార్యక్రమంలో ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజా, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, గ్రామ సచివాలయ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, రైతు సంఘం నాయకుడు కానాల రవీంద్రనాథరెడ్డి, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, ఆడియాలజిస్ట్ శివకృష్ణ, మెట్ల రమేష్ పాల్గొన్నారు.



బేతంచెర్ల: భారీ కేక్ కట్ చేస్తున్న నగర పంచాయతీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నాయకులు



రంగాపురం : సీఎం జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు



డోన్: పాతబస్టాండ్‌లో అన్నదానం నిర్వహిస్తున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు



బనగానపల్లె : ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న కాటసాని ఓబులరెడ్డి



సీఎం పుట్టిన రోజు వేడుకలో పాల్గొన్న యు.కొత్తపల్లి యువకులు

ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం

బనగానపల్లె: ప్రజారోగ్యానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని, ఆరోగ్యశ్రీ పరిధి రూ.25లక్షల వరకు పెంచడంతో పేదలకు మరింత మే లు జరుగుతుందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలోని పొదుపు భవనంలో టంగుటూరు ప్రాథమిక ఆ రోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శివశంకరుడు ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే కాటసాని ప్రజలకు ఆరో గ్యశ్రీ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా తీర్చిదిద్దారని, వైఎస్సార్ విలేజ్ హెల్త్‌క్లినిక్ ఏర్పాటు చేసి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందజేస్తున్నారన్నారు. అదేవిధంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా ఇళ్ల వద్దనే రోగులకు వైద్యసేవలు అందజేస్తున్న ఘనత జగనన్నకే దక్కిందన్నారు. బనగానపల్లె నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సౌకర్యం కల్పించేందుకు బనగానపల్లె పట్టణంలో రూ.22 కోట్లతో అధునిక సౌకర్యాలతో వంద పడకల ఏరియా వైద్యశాలను ఏర్పాటు చేశామని, సీఎం వైఎస్ జగన్ చేతుల మీదుగా త్వరలో ఈ ఆసుపత్రిని ప్రారంభిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివరామయ్య, ఎంపీహెచ్‌ఈఓ వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు బండి బ్రహ్మానందరెడ్డి, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు శ్రీకారం

బేతంచెర్ల: పట్టణంలోని హనుమాన్ నగర్ జెడ్పీ హైస్కూల్లో, శేషారెడ్డి, ఉర్దూ స్కూలు విద్యార్థులకు ప్రభుత్వం నుంచి మంజూరైన 171 ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం ఎంఈఓలు సోమశేఖర్, హెచ్ ఎం లు చంద్ర శేఖర్, రాజశేఖర్ రెడ్డి, అబ్రహ్మాం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు ట్యాబ్‌లను ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, ఉర్దూ అకాడమీ డైరక్టర్ ముర్తుజావలి, స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్ ఖాజా అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు నారాయణ, కౌన్సిలర్ నాగజ్యోతి, వైఎస్సార్‌సీపీ నాయకులు బాబుల్‌రెడ్డి, నాగరాజు, మధు సూధన్‌రెడ్డి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన దృశ్యం

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు



విద్యార్థులకు ఉచిత ట్యాబ్‌లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



విద్యార్థినికి ట్యాబ్ అందజేస్తున్న జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి



విద్యార్థినులకు ట్యాబ్‌లు అందజేస్తున్న దృశ్యం

బనగానపల్లె రూరల్ : పేదల విద్యాభివృద్ధే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ భవనంలో ఎంపీడీఓ శివరామయ్య అధ్యక్షతన ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాల 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నేత కాటసాని ఓబులరెడ్డి, ఎంపీపీ మానసవీణ, జెడ్పీటీసీ సుబ్బలక్ష్మమ్మ, మాజీ ఎంపీటీసీ సభ్యులు అబ్దుల్‌ఫైజ్, డాక్టర్ మహమ్మద్ హుస్సేన్ తదితరులతో కలిసి ఎమ్మెల్యే విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ దివంగత వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి అడుగుజాడల్లోనే సీఎం వైఎస్ జగన్ ముందుకు సాగుతున్నారన్నారు. పిల్లలను బడికి పంపే ఏ తల్లీ ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో జగనన్న గోరుముద్ద, అమ్మఒడి, విద్యా, వసతి దీవెన తదితర పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. మన విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలోనూ ప్రతిభ చూపించాలనే ఉద్దేశ్యంతో గత ఏడాది నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో అభ్యసించే 8వ తరగతి విద్యార్థులకు సుమారు రూ.17,500లు విలువ ట్యాబ్‌తో పాటు రూ. 15,500 బైజూస్ కంటెంట్ యాప్‌తో కలిపి మొత్తం రూ.33వేల ట్యాబ్‌ను ఉచితంగా అందజేస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ ఉమాకాంత్‌రెడ్డి, ఎంఈఓలు స్వరూప, శ్రీనివాసులు, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ జనార్దన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు సుదర్శన్‌రెడ్డి, అంబటి రవి కుమార్‌రెడ్డి, మోహన్‌బాబు, ఈశ్వర్‌నాయక్, పాపన్న, బాలు కంబగిరి తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే పేద కుటుంబాల్లో మార్పులు

కొలిమిగుండ్ల: విద్యతోనే పేద,మధ్య తరగతి కుటుంబాల్లో మార్పులు చోటు చేసుకుంటాయనే మంచి ఆశయంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య కోసం వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. గురువారం కొలిమిగుండ్ల,పెట్నికోట ఉన్నత పాఠశాలల్లో ఎనిమిదవ తరగతి విద్యార్థుల కోసం ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జెడ్పీచైర్మన్ మాట్లాడుతూ విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు సీఎం జగనన్న అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాయికృష్ణ, ఎంఈఓ అబ్దుల్ కలాం, కొలిమిగుండ్ల,పెట్నికోట ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు బాలసుబ్బారెడ్డి, సుధాకర్ గుప్త ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

డోన్ : పట్టణ పరిధిలోని ఎస్ఎస్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో హెచ్‌ఎం సురేష్‌బాబు ఆధ్వర్యంలో గురువారం 8, 9, 10వ తరగతి విద్యార్థులకు మున్సిపల్ కౌన్సిలర్ మిట్టా ఉమామహేశ్వరి ట్యాబ్‌ల పంపిణీ చేశారు. పేదల విద్యాభివృద్ధే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ముందుకు సాగుతుందని కౌన్సిలర్ తెలిపారు.

ప్యాపిలి: స్థానిక కస్తూర్బాలో ఎనిమిదవ తరగతి విద్యార్థులకు గురువారం ఎంఈఓ వెంకటేష్ నాయక్ అధ్యక్షతన జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రాజా రూపారాణి, ఉప సర్పంచ్ గద్దం భువనేశ్వర్‌రెడ్డి ట్యాబ్‌లు పంపిణీ చేశారు. అలాగే బూరుగల, హుసేనాపురం, చిన్నపొదిళ్ల ఉన్నత పాఠశాలల్లో వైఎస్సార్ సీపీ నాయకులు శ్యాంరెడ్డి, తులసిరెడ్డి తదితరులు ట్యాబుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రియాంక, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు బొర్రా మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంజామల: మండల కేంద్రం సంజామల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లను మండల ఉపాధ్యక్షులు చిన్న బాబు ఎంపీడీఓ నాగకుమార్, ఎంఈఓలు, రాజయ్య,ఈశ్వరయ్యలతో కలిసి ఎంపీపీ పోచా రమాదేవి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి గుండం సూర్య ప్రకాష్ రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముక్కమల్ల మాజీ సర్పంచ్ పోచా వెంకటరామిరెడ్డి,సీఆర్‌పి భాషా పాల్గొన్నారు.

అవుకు: మండల కేంద్రం అవుకు జిల్లా పరిషత్ బాలుర,బాలికల పాఠశాలలో విద్యార్థులకు గురువారం ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ చల్లా రాజశే ఖర్ రెడ్డి, జెడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మి విద్యార్థులకు ట్యాబ్‌ల వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్ రెడ్డి,ఎంఈఓ శ్రీధర్ రావు,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



బూరుగలలో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సంజామలలో విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న దృశ్యం.